క్లుప్తంగా

సీఎం జగన్‌ను కలిసిన చేజర్ల



సీఎంను కలిసిన చేజర్ల సుబ్బారెడ్డి

ఉదయగిరి: ఉదయగిరి మాజీ ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల సుబ్బారెడ్డి మంగళవారం తాడేపల్లిలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఉదయగిరి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని సీఎం సూచించారు. ఆయనతో పాటు రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

సీఎంను కలిసిన బిజివేముల



నెల్లూరు (దర్గామిట్ట): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం అనంతసాగరం మండలానికి చెందిన జిల్లా వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి బిజివేముల ఓబుల్‌రెడ్డి రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డితో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. సీఎం జగన్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

నేటి నుంచి గడప గడపకు మన ప్రభుత్వం

చేజర్ల: మండలంలోని పెరుమాళ్లపాడు సచివాలయ పరిధి పుట్టుపల్లి, కొట్టాలులో బుధ, గురువారాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. అలాగే 30, 31 తేదీల్లో అనంతసాగరం మండలం సోమశిల సచివాలయ పరిధిలో జరుగుందన్నారు. ఈ కార్యక్రమాలు సాయంత్రం 4 గంటలకు ప్రారంభమవుతాయని తెలిపారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆత్మకూరు హాజరవుతారన్నారు. నాయకులు, అధికారులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు హాజరుకావాలని కోరారు.

భూములపై హక్కులు కల్పించండి

ఆత్మకూరు: రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ మిగులు భూములు సాగు చేసుకుంటున్నామని, ఇటీవల వాటిని కొందరు అవి తమ భూములంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తాము సాగు చేసుకుంటున్న భూములపై హక్కులు కల్పించాలని మర్రిపాడు మండలం ఇర్లపాడుకు చెందిన 30 కుటుంబాల పేదలు ఆత్మకూరు ఆర్డీఓ సాధు కరుణకుమారికి వినతి పత్రం అందజేశారు. గ్రామానికి చెందిన 30కి పైగా ఎస్సీ, బీసీ కుటుంబాలు సర్వే నంబర్లు 634, 320, 335, 336, 337, 194లలో 194 ఎకరాలను సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. పలువురు ఇబ్బందులకు గురి చేయడంతో తొలుత తహసీల్దార్‌కు, అనంతరం కలెక్టర్ కలిసి అభ్యర్థించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ఆత్మకూరు ఆర్డీఓను కలిశారు. తాము సాగు చేసుకునే ఈ భూములు 2012లోనే తమకు పట్టాలు ఇచ్చారని గ్రామానికి చెందిన పలువురు తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని తెలిపారు. మెట్ట పైర్లు సాగు చేసుకుంటూ జీవనం సాగించే తమకు ఆ భూములపై హక్కులు కల్పించాలని ఆర్డీఓను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం బాధిత రైతులు బి.చిన్న తిరుపాలు, నరసింహులు, ఎం.జయమ్మ, వెంకటేష్, రత్నయ్య, సీపీఎం నాయకులు గంటా లక్ష్మీపతి, డేవిడ్‌రాజు, లక్కు ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

కావలి: కావలి ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికుల సమస్యలపై బుధవారం 11 గంటల నుంచి 12 గంటల వరకు 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు కావలి ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ప్రజలు, ప్రయాణికులు 9959225643 నంబర్‌కు ఫోన్ చేసి సూచనలు, సలహాలు ఇవ్వాలని, ఏదైనా సమస్యలు ఎదుర్కొంటుంటే తెలియజేయాలని కోరారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు సహకరించాలని కోరారు. ఆర్టీసీ కల్పిస్తున్న సౌకర్యాలు, పథకాలు, రాయితీలను తెలుసుకుని కావలి డిపో అభివృద్ధికి దోహద పడాలని డీఎం కోరారు.

126.4 మి.మీ.వర్షపాతం

ఆత్మకూరు: గడిచిన 24 గంటల్లో మంగళవారం ఉదయానికి ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో 126.4 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు ఆర్డీఓ కార్యాలయ అధికారులు తెలిపారు. అత్యధికంగా 19.6 మి.మీ. కలువాయి మండలంలో నమోదు కాగా, సీతారామపురంలో 16.4 మి.మీ. నమోదైంది. మర్రిపాడులో 18.6, ఉదయగిరి 16, ఆత్మకూరు 10.6, ఏఎస్‌పేట 14.4, సంగం 11.8, చేజర్ల 9.2, అనంతసాగరం 9.8 మి.మీ.చొప్పున నమోదైనట్లు అధికారులు వివరించారు.

అన్నదానం రోగులకు వరం

ఆత్మకూరు: ఆత్మకూరు ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో దాత కంచి పరమేశ్వరరెడ్డి నిర్వహిస్తున్న అన్నదానం రోగులకు వరం అలఘనాథ స్వామి ఆలయ మహిళా భక్తమండలి కమిటీ అన్నారు. ఆస్పత్రిలో అన్నదానం ప్రారంభించి నాలుగు నెలలు కావడంతో భక్తమండలి సభ్యులు మంగళవారం అన్నదానంలో సేవలు చేశారు. రోజుకు 400 నుంచి 500 మందికి ఓపీ ఎక్కువగా ఉండే సోమ, బుధవారాల్లో 700 మందికిపైగా భోజనం అందజేయడం గొప్ప విషయమన్నారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్షతో వివాదాలకు చెక్
- పారదర్శకంగా రీసర్వే ప్రక్రియ
- కలెక్టర్ ఎం.హరినారాయణన్



బిట్రగుంట: తహసీల్దార్ కార్యాలయంలో రీసర్వే ప్రక్రియపై రెవెన్యూ సిబ్బందికి సూచనలిస్తున్న కలెక్టర్ ఎం.హరినారాయణన్

బిట్రగుంట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష కార్యక్రమాల ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ ఎం. హరినారాయణన్ చెప్పారు. బోగోలు తహసీల్దార్ కార్యాలయాలన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష రీసర్వే ప్రక్రియను పరిశీలించారు. సర్వే జరుగుతున్న తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు. సర్వేకి సంబంధించిన రికార్డులు పరిశీలించి పలు సూచనలు చేశారు. సర్వేలో ఎటువంటి లోపాలు లేకుండా త్వరితగతిన పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత కింద 118 గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ పూర్తయిందన్నారు. ఎక్కడా ఎటువంటి సమస్యలు, లోపాలు లేకుండా పూర్తిపారదర్శకంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. రెండో విడతగా 110 గ్రామాలు ఎంపిక చేయగా ఇప్పటి వరకూ 37 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తయిందన్నారు. జిల్లాలోని మొత్తం 700 గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు వివరించారు. కలెక్టర్ వెంట కావలి ఆర్డీఓ వీకే శీనానాయక్, తహసీల్దార్ హేమంత్‌కుమార్, ఎంపీడీఓ వెంకటసుబ్బారావు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేలా వైద్య సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ ఎం హరినారాయణన్ అన్నారు. బోగోలు మండలం కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తరలించారు. ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న సేవలు, ఓపీ వివరాలు, తదితర అంశాలు, పలు రికార్డులు పరిశీలించారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉండడంతో వైద్యారోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీజనల్‌గా వచ్చే జ్వరాలు, డయేరియా, వైరల్ ఫీవర్స్ విషయంలో ముందస్తుగా నివారణా చర్యలపై దృష్టి సారించాలన్నారు. ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలందరికీ నాణ్యమైన, మెరుగైన వైద్యసేవలందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఒక్కో పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులను నియమించడంతో పాటు 45 రకాల వైద్య పరీక్షలు, అన్నీ రకాల మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా వైద్యులు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట కావలి డిప్యూటీ డీఎంహెచ్ఓ బ్రిజిత, పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ సీమా, డాక్టర్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ హరినారాయణన్

కావలి: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ పిలుపునిచ్చారు. మండలంలోని సర్వాయపాళెంలో జరుగుతున్న జగనన్న సురక్ష శిబిరాన్ని మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న సర్టిఫికెట్ల వివరాలను సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ కూడా ప్రభుత్వం అందజేస్తున్న 11 రకాల ధ్రువీకరణ పత్రాల్లో, తమకు అవసరమైన సర్టిఫికెట్లను వలంటీర్ల ద్వారా పొందాలని సూచించారు.



సర్వాయపాళెంలో జగనన్న సురక్ష క్యాంపులో అధికారులు, సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

మధ్యాహ్నం భోజనం తనిఖీ

తొలుత సర్వాయపాళెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో చేపడుతున్న నాడు-నేడు రెండో విడత పనుల వివరాలను హెచ్‌ఎం వెంకటరమణను అడిగి తెలుసుకున్నారు.



సర్వాయపాళెం హైస్కూల్‌లో విద్యార్థులతో భోజనం రుచి పై ఆరా తీస్తున్న కలెక్టర్

కస్తూర్బాగాంధీ బాలికల జూనియర్ కళాశాలను సందర్శన

పట్టణంలోని ముసునూరులో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల జూనియర్ కళాశాలను కలెక్టర్ హరినారాయణన్ మంగళవారం సందర్శించారు. కళాశాలలోని తరగతి గదులు, స్టోర్ రూమ్‌ను కలెక్టర్ పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం వివరాలను ప్రిన్సిపల్‌ను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించి, పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ వీకే శీనానాయక్, తహసీల్దార్ కె.మాధవ రెడ్డి, ఎంఈఓలు గోవిందయ్య, వెంకటసుబ్బయ్య ఉన్నారు.

కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

అల్లూరు: అల్లూరు జిల్లా పరిషత్ హైస్కూల్, సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఎం.హరినారాయణ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలల్లో మొదలైన నాడు-నేడు రెండో విడత పనులు వర్షాల కారణంగా కాస్త జాప్యం జరిగిందని, త్వరతగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని గైనకాలజీ, సర్జికల్, వివిధ విభాగాలను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట కావలి ఆర్డీఓ శీనానాయక్, ఆస్పత్రి సూపరింటెండెంట్ కట్టా వెంకటేశ్వర్లు, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ శ్రీదేవి, కమిషనర్ ఫణికుమార్, తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణ్

ప్రతి గడపకు సంక్షేమం చేరాలన్నదే లక్ష్యం

- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి
- జోరువానలోనూ గడపగడపకు మన ప్రభుత్వం



వర్షంలో తడుస్తూ సంక్షేమ బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

అల్లూరు: అర్హత ఉన్న ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, అందు కోసమే జగన్న సురక్ష కార్యక్రమం ద్వారా అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్నట్లు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం అర్హులకు సంక్షేమం, పథకాలు ఎలా ఎగ్గొట్టాలా అని చూసిందని గుర్తు చేశారు. కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెతికి వెతికి మరీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. మండలంలోని బీరంగుంట పంచాయతీలో మంగళవారం ఎమ్మెల్యే జోరువానలోనూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తనతో పాటు తడుస్తూ తిరుగుతున్న నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ప్రజల మనసుల్లో చెరగని సంక్షేమ సంతకం చేశారని గుర్తు చేశారు. ఆయన వారసుడిగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సైతం అదే ఒరవడిని కొనసాగిస్తున్నారన్నారు. అర్హత ఉండి ఇంకా పథకాలు అందకపోతే సంబంధిత గ్రామ వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి తెలియజేయాలన్నారు. పథకాల కోసం ఎవరికి ఎటువంటి లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్నామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ప్రతి కుటుంబాన్ని కలిసే అవకాశం ప్రభుత్వం కల్పించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామాల్లో పలు సమస్యలను తన దృష్టికి స్థానికులు తీసుకువచ్చారని వాటిని త్వరలోనే పూర్తి చేస్తామని వారికి తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శశిరేఖ, వైస్ ఎంపీపీ సురేంద్రబాబు, నాయకులు నీలం సాయికుమార్, బీద రమేష్, సాధక్‌రెడ్డి, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, ఉస్మాన్, దాసరి వెంకటరమణయ్య, కామేశ్వర్ రావు, గరిక నరసింహారావు, సాయిచరణ్, నిమ్మ భాస్కర్, మనోహర్, మేడా మాధవ్, మేడా నారాయణ, తాండ్ర మల్లి, అమ్ములు, చెంతాటి కరుణాకర్, సుధ, రసూల్, జంషీర్, శ్రీను పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రోత్సాహంతో ఉత్తమ విద్యాప్రమాణాలు



నందవరం మోడల్ స్కూల్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న రవీంద్రనాథ్‌రెడ్డి

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): నాలుగేళ్లుగా ప్రభుత్వం విద్యారంగంలో అమలు చేస్తున్న ప్రణాళికలతో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు పెరగడమే కాకుండా విద్యాప్రమాణాలు మరింతగా పెరిగాయని రాష్ట్ర విద్యాపరిశోధన సంస్థ డైరెక్టర్ కె రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. మర్రిపాడు మండలం నందవరం మోడల్ స్కూల్‌ను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పాఠ్యపుస్తకాలతో పాటు వివిధ రకాల ప్రోత్సాహకాలు తయారీ నుంచి విద్యార్థులకు చేరే వరకు ప్రభుత్వం ద్వారా జరుగుతున్న పరిణామ ప్రక్రియను వీడియోల ద్వారా విద్యార్థులకు వివరించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పేట శ్రీనివాసులరెడ్డి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్ పథకం ప్రారంభం



జలజీవన్ మిషన్ ద్వారా ట్యాపును ప్రారంభించి నీరు విడుదల చేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

కొండాపురం: మండలంలోని శెట్టిపాళెం పంచాయతీ మాలినేనివారిపాళెంలో నూతనంగా రూ. 57 లక్షలతో నిర్మించిన జలజీవన్ మిషన్ పథకాన్ని మంగళవారం మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు అందించే అవకాశం లభించిందన్నారు. అన్ని పంచాయతీల్లో ఈ పథకాన్ని ఏర్పాటు చేసి తాగునీరు అందేలా చూస్తామన్నారు. తద్వారా మెట్టప్రాంతం ఉదయగిరి నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొడ్డు అనూరాధ, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, స్థానిక సర్పంచ్ దావులూరి మాల్యాద్రి, దావులూరి చిన కొండయ్య, చింతలదేవి ఎంపీటీసీ హజరత్ ఉన్నారు.

మణిపూర్ మారణకాండను ఖండించండి

ఆత్మకూరు: దేశం తలదించుకునేలా మణిపూర్‌లో ఇటీవల మహిళలపై దారుణాలు జరిగాయని, దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలని, కారకులను కఠినంగా శిక్షించాలని కులవివక్ష సంఘం (కేవీపీఎస్) నాయకులు కోరారు. మణిపూర్ మారణకాండకు వ్యతిరేకంగా పట్టణంలోని గిరిజనకాలనీలో మంగళవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆ రాష్ట్రంలో వేర్పాటువాదం పెరుగుతున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, మహిళల మానప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎ నాగయ్య, పెంచలయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా సంతోషం



శెట్టిపాళెం పంచాయతీలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్లు అందిస్తున్న రాజగోపాల్‌రెడ్డి

- ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

కొండాపురం: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా సంతోషం నెలకొందని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని శెట్టిపాళెం పంచాయతీలో రాజగోపాల్ రెడ్డి గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పథకాలు ప్రజలకు అందుతున్న తీరు, అందిన సాయాన్ని వివరించారు. ప్రజల సమస్యలను విని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సంక్షేమ పథకాల బుక్‌లెట్లను అందించి వారితో ఆప్యాయంగా మాట్లాడారు. రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో ప్రకటించినవే కాకుండా ప్రకటించని అనేక పథకాలను అమలు చేసి మాట తప్పని నేతగా నిలిచారన్నారు. చేనేత వృత్తిని నమ్ముకున్న చేనేతలను ఆదుకునేందుకు మగ్గం ఉన్న ప్రతి కుటుంబానికి వైఎస్సార్ నేతన్న నేస్తం కింద ఏటా రూ.24 వేలు ఆర్థిక సాయం అందిస్తూ ఆదుకున్న ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రైతాంగానికి చేయూతనందించేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకుని రైతులు ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. ప్రజలు టీడీపీ మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ముఖ్యమంత్రి గ్రామాల్లో సచివాలయం, ఆర్బీకే, విలేజ్ హెల్త్‌క్లినిక్‌లు ఏర్పాటు చేసి గ్రామ స్వరాజ్యానికి సరైన భాష్యం చెప్పారన్నారు. నిత్యం ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం పరితపించే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు నిత్యం అసత్యాలను ప్రచారం చేస్తున్నాయని దుయ్యబట్టారు. అధికారంలో ఉండి చేయకుండా విస్మరించిన నేతలు మళ్లీ అవకాశమిస్తే చేస్తామని చెప్పే కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మరన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొడ్డు అనూరాధ, మండల కన్వీనర్ చిమ్మిలి రాజేంద్రప్రసాద్, శెట్టిపాళెం సర్పంచ్ దంపూరి రాజశేఖర్, మాజీ మండల కన్వీనర్లు నరసింహారావు, కర్తం శ్రీనివాసులరెడ్డి, చిమ్మిలి రవీంద్ర, పి.రవీంద్ర రెడ్డి, దార్ల గోపి, కొండయ్య, మంచాల శంకర్, టి.బాలయ్య, రామమూర్తినాయుడు, వీరెళ్ల మాధవ, పుల్లయ్య, చంద్రయ్య, వివిధశాఖల మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

రాజగోపాల్‌రెడ్డిని కలిసిన వైఎస్సార్‌సీపీ నేతలు

జలదంకి: ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని మంగళవారం బ్రాహ్మణపల్లిలోని ఆయన నివాసంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చేవూరు జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో జలదంకి మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. రాజగోపాల్‌రెడ్డి వారితో మాట్లాడుతూ నాయకులందరూ మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. జలదంకి మండలంలో జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో త్వరలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉంటుందన్నారు. దీనికి సంబంధించి మండలంలోని నాయకులతో చర్చించి షెడ్యూల్ తయారు చేయాలని జనార్దన్‌రెడ్డికి సూచించారు. తన మీద అభిమానంతో పెద్ద ఎత్తున జలదంకి మండలం నుంచి వచ్చిన వారికి రాజగోపాల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ నాయకులందరి సహకారంతో 2019 ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ కన్నా 2024లో రాజగోపాల్‌రెడ్డికి అత్యధిక మెజార్టీ వచ్చేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. రాజగోపాల్‌రెడ్డిని కలిసిన వారిలో జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి, సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్రరెడ్డి, నాయకులు గుర్రం జగ్గయ్య, మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, గండు కృష్ణారెడ్డి, పులిమి బాబుల్‌రెడ్డి, పసుపులేటి ప్రసాద్, వంటేరు చిన లక్ష్మీనరసారెడ్డి తదితరులు ఉన్నారు.



రాజగోపాల్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసిన వైఎస్సార్‌సీపీ నాయకులు

కంటి చూపుతో సరికొత్త జీవితం

- డాక్టర్ రాఘవరెడ్డి

అనుమసముద్రంపేట: కంటి చూపుతో సరికొత్త జీవితం ప్రారంభమవుతుందని ఎన్‌ఆర్‌ఐ డాక్టర్ గోసల రాఘవరెడ్డి అన్నారు. శంకర నేత్రాలయం ఆధ్వర్యంలో 11 రోజులుగా నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరం మంగళవారంతో ముగిసింది. అనంతరం ఆపరేషన్ చేయించుకున్న వారికి ఆయన అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ దేవుడు మనుషులను పుట్టించాడని, ఆయన ఇచ్చిన చూపు పోయే స్థితిలో ఉంటే మళ్లీ కంటి చూపు తెప్పించడమే పునర్జన్మ అని తెలిపారు. దాదాపు రూ.15 లక్షలు సొంత నిధులు వెచ్చించి సొంత మండలానికి సేవ చేయాలనే ఆశయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరానికి వచ్చి కంటి పరీక్షలు, ఆపరేషన్లు చేయించుకున్న ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. దాదాపు 1,300 మంది వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారని, అందులో 220 మందికి ఆపరేషన్లు చేసి కంటి చూపును తెప్పించామన్నారు. మరో 360 మందిని చెన్నైలోని శంకర నేత్రాలయానికి పంపించి అక్కడ ఆపరేషన్లు చేయించనున్నట్లు ఆయన తెలిపారు. 11 రోజుల పాటు వైద్యశిబిరానికి సహాయ సహకారాలు అందించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శంకర నేత్రాలయం వైద్యులు శంకర్, గజేంద్ర, హసినితో పాటు 25 మంది టెక్నికల్ సిబ్బంది ఈ ఆపరేషన్లలో పాల్గొని విజయవంతం చేయడం ఆనందమని తెలిపారు.



మాట్లాడుతున్న ఎన్‌ఆర్‌ఐ డాక్టర్ గోసల రాఘవరెడ్డి

జగనన్న సురక్ష.. సంక్షేమానికి రక్ష

ఆత్మకూరురూరల్: జగనన్న సురక్ష.. సంక్షేమానికి సురక్ష అని ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ అన్నారు. మండలంలోని వాశిలిలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 606 మందికి ధ్రువపత్రాలు అందజేశారు. సర్పంచ్ చెలిక రమాహరిబాబు ఏఓ శ్రీనివాసులు, ఏపీఓ శిరీషా, ఏపీయం వెంకాయమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నయోమి, ఈఓపీఆర్‌డీ ఉషారాణి పాల్గొన్నారు.

- మర్రిపాడులో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 740 మందికి ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశామని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ తాజా మాజీ కన్వీనర్లు బొర్రా సుబ్బిరెడ్డి, గంగవరపు శ్రీనివాసులునాయుడు సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు నాయుడు హజరత్‌రెడ్డి, సర్పంచ్ బీబీజాన్, ఇన్‌చార్జి ఎంపీడీఓ మస్తాన్ ఖాన్ పాల్గొన్నారు.

ప్రజలకు అండగా జగనన్న సురక్ష

చేజర్ల: మండలంలోని నాగులవెలటూరులో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఎల్‌డీఓ రమణయ్య, ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి, ఎంపీడీఓ ఎస్‌కే కరిముల్లా, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

- అనంతసాగరం మండలం మినగల్లు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ ప్రదీప్, ఎంఈఓ బాలకృష్ణారెడ్డి, జేసీఎస్ కో ఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కేతా రామకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ పి శ్రీనివాసులు, సర్పంచ్ బి.పెంచలయ్య పాల్గొన్నారు.

సంగం: మండలంలోని జెండాదిబ్బ సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించి దరఖాస్తుదారులకు 1,495 ధ్రువీకరణపత్రాలు అందజేశారు. ఎంపీడీఓ గోపి, తహసీల్దారు నాగరాజు, సర్పంచ్ పదమ్మ, ఉప సర్పంచ్ నరేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు కె శంకరయ్య పాల్గొన్నారు.

ఉదయగిరి: పట్టణంలోని బిట్-2 సచివాలయంలో జనగన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మోది రామాంజనేయులు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్ సర్పంచ్ పి.సామ్రాజ్యం, ఉపసర్పంచ్ ముర్తుజాహుస్సేన్, ఎంపీటీసీ పెదమస్తానీ, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాల్బి ఎస్దాని, ఎంపీటీసీ ఉప్పుటూరి హరి, తహసీల్దార్ జగదీష్‌బాబు, ఎంపీడీఓ మల్లికార్జునరావు, ఈఓపీఆర్డీ నరసయ్య, నాయకులు పాల్గొన్నారు.



వాశిలిలో దరఖాస్తుదారులకు ధ్రువపత్రాలు అందిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కొండాపురం: మండలంలోని గరిమెనపెంటలో మంగళవారం తహసీల్దార్ హుస్సేన్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. సర్పంచ్ గున్నా విజయమ్మ, ఎంపీటీసీ గోపిదేశి యానాదమ్మ, ఎంపీడీఓ బ్రహ్మయ్య, ఐకేపీ ఏపీఎం మనోహర్, పీఆర్‌ఏఈ శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జిలానీ పాల్గొన్నారు.

కలిగిరి: మండలంలోని గంగిరెడ్డిపాళెంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. 435 సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. తహసీల్దార్ శ్రీరామకృష్ణ, ఎంపీడీఓ ఆర్‌వీ కళాధర్‌రావు, ఎంపీటీసీ సభ్యుడు పోలు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుమసముద్రంపేట: మండలంలోని పెద్దబ్బీపురం, శ్రీకొలను గ్రామాల్లో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి, తహసీల్దారు ఏవీ రమణరావు, ఎంపీడీఓ భాస్కర్, రాజవోలు సొసైటీ చైర్మన్ కె ప్రభాకర్‌రెడ్డి, హసనాపురం సర్పంచ్ కృష్ణయ్య, ఎంపీటీసీ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

వరికుంటపాడు: మండలంలోని వేంపాడులో సర్పంచ్ తాతపూడి విజయమ్మ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎంపీపీ గవదగట్ల వెంకటలక్ష్మమ్మ, తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఏఓ వేణుగోపాలరావు, కోఆప్షన్ సభ్యుడు జిలానీ తదితరులు పాల్గొన్నారు.

దుత్తలూరు: మండలంలోని తెడ్డుపాడులో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ సోమ్లానాయక్, ఎంపీడీఓ సాయిప్రసాద్, ఎంఈఓ వెంగయ్య, సర్పంచ్ బోయపాటి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

వింజమూరు(ఉదయగిరి): వింజమూరు సచివాలయం-5లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. డ్వామా పీడీ వెంకట్రావు, తహసీల్దార్ రవీంద్ర బాబు, ఎంపీడీఓ కిరణ్‌కుమార్, సర్పంచ్ ఎస్.సుజన, ఉపసర్పంచ్ మిడదాల విజయలక్ష్మి పాల్గొన్నారు.